క్లుప్తంగా

సుదర్శన హోమం


సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

చివ్వెంల : ఉండ్రుగొండ శివారులోని శ్రీ లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో పుష్య మాస పౌర్ణ మి సందర్భంగా శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితు లు మంత్రోచ్చరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అగ్నితో హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణ కుమార్, బందకవి కృష్ణమోహన్, కట్టికోల మధుసూదన్ పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి


45వ వార్డులో వ్యాక్సినేషన్‌ను ప్రారంభిస్తున్న గండూరి కృపాకర్

సూర్యాపేట : ఉచిత కరోనా వ్యాక్సినేషన్ కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్య క్షుడు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృ పాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 45వ వార్డు విద్యానగర్‌లో గండూరి జానకమ్మ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద మొదటి, రెండవ డోస్, బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్ర మంలో కొత్త మధుసూదన్‌రెడ్డి, సంయుక్త రాణి, శ్రీపాద రాజేంద్రప్రసాద్, ప్రతాపని చక్ర ధర్, ఇమ్మడి రంజిత్‌కుమార్, మంగతాయమ్మ, ప్రేమలత, ఏఎన్‌ఎంలు మాధవి, సుశీల, ఆశా వర్కర్లు విజయ, మణెమ్మ, శ్రీలత, వార్డు అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, భిక్షం, కళ్యా ణ్, వెంకటేష్, సందీప్ పాల్గొన్నారు.

కరోనాను అరికడదాం


అవగాహన కల్పిస్తున్న కళాశాల విద్యార్థులు

పెన్‌పహాడ్ : కరోనా వైరస్ సంక్రమణను అరిక డదామని లయోలా కళాశాల అగ్రికల్చర్ విద్యార్థులు అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో లయోలా కళాశాల విద్యార్థులు సత్య, రాజేష్, రవి, శివనందు, సంతోష్, బలరామ్, స్కూల్ ఉపాధ్యాయులు, వెంకన్న, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

7న ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నాగారం : సంక్రాంతి పండుగను పురస్కరిం చుకొని భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీల్లో నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు భగత్‌సింగ్ యూత్ అధ్యక్షుడు బయ్యం వికాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రథమ బహుమతి రూ.10,016, ద్వితీయ బహుమతి రూ.8,016, తృతీయ బహుమతి రూ.6,016, చతర్థ బహుమతి రూ.4,016లతో పాటు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివ రాలకు సెల్ 7013113346, 9502912781 నంబర్లను సంప్రదించాలని కోరారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

పెన్‌పహాడ్ : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 7స్టార్ యూత్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్న మెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ గులామ్, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయాలి

తుంగతుర్తి : ఎస్సారెస్పీ కాలువల ద్వారా యాసంగి పంటలకు నీటిని విడుదల చేయా లని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలని అధికారులను కో రారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల్లో కాలువలకు గండ్లు పడటం, ఇతర ఆటంకాలతో చివరి వరకు నీరు అందడంలే దని తెలిపారు. సమావేశంలో సీపీఎం నాయ కులు బుర్ర శ్రీనివాస్, పల్లా సుదర్శన్, గడ్డం ఎల్లయ్య, అంతయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొలిశెట్టి యాదగిరిరావు

కూలీలు దొరక్క అయోమయం

- చేలలోనే ఉండిపోతున్న పత్తి
- వరినాట్ల సమయం కావడంతో కూలీల కొరత
- ఆందోళన చెందుతున్న రైతులు


మండల కేంద్రంలో చేనులోనే ఉన్న పత్తి

పెన్‌పహాడ్ : పత్తి పంటను నమ్ముకున్న రైతులు ఈ సంవత్సరం ఆశించిన లాభాలు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మొదట్లో ధర మెరు గ్గానే ఉన్నప్పటికీ అది కొద్దిరోజులు మాత్రమే పలికింది. ప్రస్తుతం పంట చేతికి వచ్చే సమయానికి కూలీలు దొరక్క, ధరలు తగ్గడంతో రైతులు పరే షాన్ అవుతున్నారు.

దాదాపు 4300 ఎకరాల్లో..

మండలంలో చాలా మంది రైతుల పత్తి పంట ఇంకా చేలల్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పత్తి ఏరేందుకు కూలీలు దొరక్కపోవడంతో రైతులు దిగాలు చెందు తున్నారు. ఈ సారి మండలంలో దాదాపు 4300 ఎక రాల్లో పత్తి పంట సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి వరినాట్లు ప్రారంభం కావడంతో ప్రస్తుతం కూలీల కొరత ఏర్పడింది. పత్తి పంట ఏరేందుకు, వరినాట్లకు రైతులు అదనపు ఛార్జీలు పెట్టుకుని ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసు కువస్తున్నారు. వరినార్లు ముదిరిపోతాయని ముం దుగా నాట్ల పనుల్లో రైతన్నలు ఉన్నారు. ఇక పత్తి పగిలి చేలలోనే ఉంటోంది. ఈ పరిస్థితుల కారణం గా కూలి రేట్లు కూడా పెరిగాయని రైతులు పేర్కొం టున్నారు. అంత మొత్తంలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా సరిపడా కూలీలు అందుబాటులో లేకపోవ డంతో కొంత మంది రైతులు పత్తి పంటను చేలలోనే వదిలిపెడుతున్నారు.

ఒకేసారి పత్తి ఏరివేత, వరినాట్లు



పత్తి పంట ఏరుడు, వరినాట్లు ఒకేసారి మొదలయ్యాయి. దీంతో కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్నాం. చాలా మంది రైతులు పత్తి పంటను వదిలేసి ముందుగా వరినాట్లు వేసుకుంటున్నారు. గ్రామంలో దొరక్కపోతే ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆటోల్లో కూలీలను తీసు కువచ్చి పనులు చేయించుకుంటున్నాం. అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది.

– చెన్ను సైదిరెడ్డి, రైతు, అనాజిపురం

కూలీలు దొరకడం లేదు



వరినాట్లు, పత్తి ఏరేందుకు కూలీలు దొరకడం లేదు. వారు కోరిన కూలి ఇద్దామన్నా గ్రామాల్లో కూలీలు రావడం లేదు. అదనపు ఛార్జీలు చెల్లిం చి మరీ ఇతర మండలాల నుంచి కూలీలను పిలిపించుకుంటున్నాం. చాలా మంది రైతుల పత్తి నేటికీ చేలల్లోనే ఉంది.

– ఉట్కూరి కేశవరెడ్డి, రైతు, అనాజిపురం

అవినీతి పాలన అంతం చేసేందుకు బీజేపీ సిద్ధం


దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న సంకినేని


అర్వపల్లి : మాట్లాడుతున్న రామచంద్రయ్య

దురాజ్‌పల్లి : తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనను అంతం చేయడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధమైందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు సంకినేని వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా నేడు రాష్ట్రవ్యా ప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ కార్య కర్తల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ ద్వారా పోలింగ్ బూత్ కార్యకర్తలతో మాట్లాడి దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. అంతకు ముందు పోలింగ్ బూత్ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించ నున్న త్రివేణి ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, మన్మథరెడ్డి, అబీద్ పాల్గొన్నారు.

నేడు బీజేపీ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం

అర్వపల్లి : అర్వపల్లిలోని లక్ష్మీ గార్డెన్‌లో శనివారం జరిగే బీజేపీ నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. శుక్రవారం అర్వ పల్లిలో జరిగిన నియోజకవర్గ ముఖ్యుల సమావేశం లో మాట్లాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వర్చువల్ సమావేశం ద్వారా మాట్లాడుతా రని చెప్పారు. ఇందుకోసం స్థానిక గార్డెన్‌లో స్క్రీన్ లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలోని బూత్ కమిటీ సభ్యులు అర్వపల్లికి వచ్చి నడ్డా ప్రసంగాన్ని తిలకిస్తారని చెప్పారు. ఈ సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా, బయ్యని చంద్రశేఖర్, కొణతం నాగార్జున్‌రెడ్డి, కూర శంకర్, పగిళ్ల శంకర్, సాగర్, సోమయ్య, చిరంజీవి, బంగారి, రాజు, రమేష్, వెంకటేశ్వర్లు, బైరబోయిన నాగయ్య, అశ్విన్, అంగోత్ శ్రీనివాస్‌నాయక్, మల్ల య్య, బీరమల్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ కమిటీల ఎన్నిక

నాగారం : బహుజన సమాజ్ పార్టీ నాగారం మం డల కమిటీని బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చింతకుంట్ల చింతయ్య, ఉపాధ్యక్షురాలు కమటకం శోభల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈదుల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా సుంకరి వీరన్న, ప్రధాన కార్యదర్శిగా మల్లేపాక ఎలేందర్, కోశాధి కారిగా రింగు శేఖర్, కార్యదర్శిగా మహేష్ ఎన్నిక య్యారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఎర్ర రాంబాబు, యాకోబు, ప్రదీప్, బాలరాజు, మహే ష్, సందీప్, సైదులు, సురేష్, నాగేష్, బాలు, చిం టూ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ ని ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ చింతకుంట్ల చింతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్పటి ఉపేందర్, ఉపా ధ్యక్షుడిగా భూతం లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి భానుప్రసాద్, కోశాధికారిగా బర్పటి మల్లేష్, కార్యదర్శిగా గోల్కొండ వెంకన్న ఎన్నిక య్యారు. వారికి నియోజకవర్గ కన్వీనర్ చింతయ్య నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, ఉపేందర్, యాకయ్య పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన


కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

సూర్యాపేట : పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ రామా నుజులరెడ్డి అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రగతి నిధులు రూ.4 కోట్లతో జరుగుతున్న కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ రామానుజులరెడ్డి శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. పెండింగ్ పనులను త్వరతగతిన పూ ర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు. వారి వెంట వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, జహీర్, వెంపటి సురేష్, మున్సిపల్ డీఈ సత్యా రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీను, హెల్త్ అసిస్టెంట్ సురేష్ తదితరులు ఉన్నారు.

అన్నదానం ఏర్పాటు..

పట్టణంలోని జేజేనగర్‌లో ఉన్న కనకదుర్గమ్మ ఆల యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పెడబల్లి రామానుజులరెడ్డి, కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనసాని నాగేశ్వరరావు, సారగండ్ల మాణిక్యమ్మ, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


చివ్వెంలలో మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీఓ గోపి, ఏపీఓ నాగయ్య, తదితరులు


సూర్యాపేట : మొక్కలకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్య త అని మండల పంచాయతీ రాజ్ అధికారి టి.గోపి అన్నారు. శుక్రవారం గ్రీన్ డే సందర్భంగా మండల కేంద్రంలో హరితహారం మొక్కలకు నీరు పోసి మాట్లాడారు. అదే విధంగా పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యద ర్శులు రజినిరెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి

సూర్యాపేట : పట్టణంలో హరితహారం కార్యక్రమం లో భాగంగా నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. వాటరింగ్ డేలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 32వ వార్డులో మొక్కలకు నీళ్లు పోసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామా నుజులరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ ఎస్‌కే.జహీర్, కో ఆప్షన్ మెంబర్ వెంపటి సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఉన్న సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయి స్తున్న సిద్ధార్థ పాఠశాల చైర్మన్ మద్రు హన్మంత్ రావుపై చర్యలు తీసుకొని పాఠశాలను సీజ్ చేయా లని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో సిద్ధార్థ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిం చాల్సింది పోయి వారిని బాలకార్మికులుగా తయారు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్‌వర్మ, లిం గయ్య యాదవ్, గుండాల సందీప్, సంపత్ నాయుడు, బంటు సందీప్, కరుణాకర్, జనార్దన్, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

11న కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ మహాసభ

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం గ్రామిక మహిళల శ్రమను గుర్తించి కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు దేశోజు మధు అన్నారు. ఈ నెల 11వ తేదీన సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ప్రగతి శీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్లను శుక్రవారం తిరుమలగిరిలో ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవన స్థితిగతులు దిగజారి పోతున్నాయని తెలిపారు. చాలీ చాలని వేతనాలతో అధిక పని భారం మోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలమ్మ, సునీత, సరిత, యాదమ్మ, సత్తయ్య, రజిత, స్వరూప, రేణుక, నర్సమ్మ పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు


అర్వపల్లి : తిమ్మాపురంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటిస్తున్న డివిజన్ అధికారి స్రవంతి


పెన్‌పహాడ్ : అవగాహన కల్పిస్తున్న డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కన్నా జగన్

అర్వపల్లి : నీటి వసతి గల రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి స్రవంతి అన్నారు. శుక్రవారం తిమ్మాపురంలో బొడ్డు ముత్తయ్య అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ సాగును పరిశీలించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరిసాగు చేసుకునే నీటితో రెం డున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని సూచించారు. ఈ పం టను ఒకసారి నాటుకుంటే 25నుంచి 30ఏళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. నాటిన నాలుగవ సంవత్సరం నుంచి పంటకోత మొదలై ప్రతినెలా దిగుబడి వస్తుందని చెప్పారు. ఒక ఎకరంలో సగటు న 8నుంచి 10టన్నుల దిగుబడి వస్తుందని తెలిపా రు. ఆసక్తి గల రైతులు ఉద్యాన అధికారులను సంప్ర దించాలని సూచించారు. కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయ కుడు రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధి పసుల సైదులు, రైతులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడు లు సాధించవచ్చని డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి కన్నా జగన్ గౌడ్ అన్నారు. మాచారం గ్రామంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవ గాహన కల్పించారు. ఎర్రగడప, ఇసుక, నీరు నిల వ్వని నల్లరేగడి నేలల్లో కూడా బిందుసేద్యంతో ఆయి ల్‌పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఎకరంలో 57మొక్కలు నాటాలని ఒకసారి నాటితే 25 సంవ త్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఆయి ల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ అసి స్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రీమియర్ డ్రిప్ కంపెనీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జగదీష్, రైతులు ముదిరెడ్డి వెం కట్‌రెడ్డి, అనిరెడ్డి దుర్గారెడ్డి, కేశగాని శ్రీను, బొల్లం పెద్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వైద్యసిబ్బందికి అవగాహన

తిరుమలగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు సుఖ ప్రసవాలు అయ్యేలా చూడాలని వైద్యాధికారిణి మల్లెల వందన కోరారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందికి అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రస వాల సంఖ్య పెంచాలని, ప్రభుత్వం అందించే పథ కాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ని 8వ వార్డులో (అనంతారంలో) కామినేని ఫౌండే షన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని వార్డు కౌన్సిలర్ శాగంటి అనసూయరాములు ప్రారంభించి మాట్లా డారు. వైద్యశిబిరాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా 150 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సతీష్, భరత్, ప్రవీణ్, శ్రావణి, జానయ్య, నాయకులు బాబు గౌడ్, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : మండల కేంద్రానికి చెందిన ఆకారపు సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యు లను పరామర్శించి, క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేడబోయిన యాదగిరి, అనంతుల సోమేష్, బండారి శ్రీనివాస్, కడియం స్వామి, మంగదుడ్ల రమేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు సర్వే


చిల్పకుంట్లలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్లలో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో గుర్తిం చడం కోసం అధికారులు శుక్రవారం సర్వే నిర్వహిం చారు. గ్రామంలో నిర్మించిన 30 ఇళ్లకు గానూ 140 మందిని అధికారులు గ్రామ సభ ద్వారా గుర్తించగా వీరిలో నిజమైన అర్హుల ఎంపిక కోసం సర్వే చేపట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొం పెల్లి రాంరెడ్డి, సర్వే అధికారులు కపిల్, రమ, మధు సూదన్‌రావు, వీఆర్ఏ భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

సూర్యాపేటటౌన్ : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ఎస్ఎస్ఓ పరీక్షలో జిల్లా కేంద్రంలోని జే9 పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థు లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఫైనల్ లెవల్‌కు అర్హత సాధించారని పాఠశాల చైర్మన్ గండూరి ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠ శాలకు చెందిన సాయిచరణ్‌రెడ్డి, అక్షయకృష్ణ, మణి సాయి, చరణ్‌తేజ, ఉజ్వల్, సాత్విక, కౌశిక్‌లు అర్హత సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను అభినందించారు.

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

తిరుమలగిరి : జర్నలిస్టుల సంక్షేమమే రాష్ట్ర ప్ర భుత్వ ధ్యేయమని తిరుమలగిరి వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కు మార్ అన్నారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్టు (143) ద్వితీయ రాష్ట్ర మహాసభల పోస్టర్లను శుక్రవారం తిరుమలగిరిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సురుగురు శ్రీనివా స్, కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

18నుంచి కంటివెలుగు

అర్వపల్లి : ఈ నెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు విజ యవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ హర్షద్ కోరారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో జరిగిన ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామం లో ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునేలా చూడా లన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, ఏఎన్‌సీ రిజిస్ట్రే షన్, ప్రసూతీలు, ఎన్‌సీబీ తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ చరణ్, సూపర్‌వైజర్ వెంకటరావమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి గడియారం బహూకరణ

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్ర గ్రంథాల యానికి ఖమ్మం జిల్లాకు చెందిన ఆరెంపుల లాలు తన మిత్రుడు బదావత్ నాగేశ్వర్‌రావు చేతుల మీదు గా శుక్రవారం గోడ గడియారాన్ని బహూకరిం చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్యామ్‌సుంద ర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : గ్రామ పంచాయతీలకు నిధులు విడు దల చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించి మాట్లాడారు. అనేకమంది సర్పంచ్‌లు ఊరు అభివృద్ధి కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఇఫ్టు జిల్లా కన్వీనర్ రామోజీ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, జయమ్మ, గులాం, అనిల్, రాజేష్, రమే ష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ


చివ్వెంల : క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న టీపీటీఎఫ్ నాయకులు


నూతనకల్‌లో డైరీ ఆవిష్కరిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) క్యాలెండ ర్, డైరీలను ఆ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యద ర్శి తూము శ్రీనివాస్, శిగ వీరస్వామి, సురేష్ కుమా ర్, బండపల్లి వెంకన్న, సీహెచ్ కవిత పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాం గణంలో శుక్రవారం ఆల్ ఇండియా లాయర్స్ యూ ని యన్ (ఐలూ) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొం డ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి సీనపల్లి సోమేశ్వర్, న్యాయవాదులు గుడిపురి వెంకటేశ్వర్‌రావు, కాకి రాంరెడ్డి, మోదుగు వెంకట్‌రెడ్డి, జటంగి వెంకటేశ్వ ర్లు యాదవ్, కొంపల్లి లింగయ్య, డపుకు మల్లయ్య, తల్లమళ్ల హస్సెన్, గుంటూరు మధు, పోలేబోయిన నర్సయ్య, రామరాజు, బొల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్‌కుమార్, గుడుగుండ్ల ప్రకాశ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో..

చివ్వెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శుక్రవారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ (పీఆర్‌టీయూ టీఎస్) క్యాలెండర్, డైరీలను ఆ సం ఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, మండల అధ్యక్ష, కార్యద ర్శులు షేక్ బషీర్, బండారి చంద్రారెడ్డి, అసోసి యేట్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కట్కూరి రవీం దర్‌రెడ్డి, కె.సత్యనారాయణరెడ్డి, వై.రాజశేఖర్‌రెడ్డి, సౌజన్య, డేగల కృష్ణ, రామయ్య, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం డైరీ ఆవిష్కరణ

నూతనకల్ : పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లాశాఖ ఉపాధ్యక్షుడు తండు సత్యనారాయ ణగౌడ్, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఏలేటి నారాయణరెడ్డి, బందు కృష్ణయ్య, గిలకత్తుల పద్మ, యాస కౌసల్య, ఎండీ.జాన్, గిలకత్తుల రామస్వా మి, సంకి ఆంధ్రయ్య, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


చివ్వెంల : క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న పీఆర్‌టీయూ నాయకులు


చివ్వెంల : క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న న్యాయవాదులు

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నూతనకల్ : ప్రతి విద్యార్థి గణితశాస్త్రంలోని మెళకు వలు తెలుసుకుని గణితంలో రాణించాలని పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు అన్నా రు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణి తశాస్త్రంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర ఉపాధ్యాయు లు పులుసు శ్రీనివాస్, పతంగి శ్రీనివాస్, మోతీలా ల్, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు కేవలం రెం డు మరుగుదొడ్లే ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలో అదనంగా మరుగు దొడ్లు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్ కోరారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి మాట్లాడారు. మరుగుదొడ్లకు నీటి సౌక ర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. తాగు నీటి వసతి లేక కలుషితమైన నీటినే తాగుతున్నారని, అధికారులు స్పందించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, గంట అమరేం దర్‌రెడ్డి, దానయ్య, ఎండీ.హఫీజ్, వార్డు కౌన్సిలర్ భాస్కర్, కందుకూరి విశ్వేశ్వర్, మల్లయ్య, యాద గిరి, వంశీ, నర్సింహా, రవి, ఉపేందర్ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు